ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :238 ఆదివారం జూన్ 21 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## వర్షపు నీటి సంరక్షణ....

## భవిష్యత్తుకు భరోసా



○భూగర్భ జలాల క్షీణత ఆందోళనకరం
○వర్షపు నీరే నీటి సంక్షోభానికి పరిష్కారం
○ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు అవసరం

జూన్ 20 (మనప్రజాప్రతినిధి): వర్షాకాలం ప్రారంభమైనప్పుడల్లా దేశంలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుంటాయి. అయితే అదే సమయంలో వేసవిలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు కనిపిస్తుంటాయి. దీనికి ప్రధాన కారణం వర్షపు నీటిని సంరక్షించడంలో జరుగుతున్న నిర్లక్ష్యమే. ప్రతి ఏడాది లక్షల కోట్ల లీటర్ల వర్షపు నీరు వృథాగా నదులు,

2

## యోగాంధ్రకు ఘన శ్రీకారం



●ఉండవల్లిలో యోగా వేడుకలు
●చంద్రబాబుపై రాందేవ్ ప్రశంసలు
●అమరావతికి ఉజ్వల భవిష్యత్తు

అమరావతి, జూన్ 20 (మన ప్రజాప్రతినిధి): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా చారిత్రాత్మక ఉండవల్లి గుహల వేదికగా యోగా వేడుకలను వైభవంగా

2

## విశాఖకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక



◆విద్యార్థులకు పట్టాల ప్రదానం
◆ప్రతిభావంతులకు స్వర్ణ పతకాలు
◆భారీ భద్రతా ఏర్పాట్లు

విశాఖపట్నం, జూన్20 (మనప్రజా ప్రతినిధి): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 30వ తేదీన విశాఖపట్నం పర్యటనకు రానున్నారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న తొలి స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగాపాల్గొననున్నారు. విశ్వ విద్యాలయం ఆవిర్భావం అనంతరం

2

## క్రీడలతోనే విద్యార్థుల సమగ్ర వికాసం

■తూంకుంటలో ఫుట్‌బాల్ మైదానం ప్రారంభం
■యోగాకు పాఠశాలల్లో ప్రాధాన్యం ఇవ్వాలి
■పిల్లల భవిష్యత్తే దేశ భవిష్యత్తు



2

## కార్మికుల సమస్యలపై కవిత ఆగ్రహం

✦డిపెండెంట్ ఉద్యోగాలపైప్రభుత్వానికి నెల గడువు
✦భూపాలపల్లిలో జెండా పండుగ కార్యక్రమం
✦కార్మికుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం



భూపాలపల్లి, జూన్ 20 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భూపాలపల్లి జిల్లాలోని కాకతీయ ఖని-5 గని వద్ద కార్మికులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. సింగరేణి బాయిబాట కార్యక్రమంలో భాగంగా కార్మికులతో నేరుగా మాట్లాడిన ఆమె, డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం నెల రోజుల్లో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒక నెలలోగా ఉద్యోగాలు కల్పించకపోతే భూపాలపల్లిలోనే నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు. కార్మిక కుటుంబాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. గత కొన్ని రోజులుగా కార్మికులతో మాట్లాడుతున్నానని, వారికి కనీస సౌకర్యాలు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న కుటుంబాలు తీవ్ర నిరాశలో ఉన్నాయని, వారి బాధలు విన్నప్పుడు మనసు కలిచివేసిందని పేర్కొన్నారు. కార్మికులను ఇబ్బంది పెడితే ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. భూపాలపల్లిలో జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన కవిత, తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారమే తమ పార్టీ లక్ష్యమని చెప్పారు. కార్మికులు, మహిళలు, పేదల సమస్యలపై నిరంతరం పోరాడతామని స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో భవిష్యత్తులో మరింత బలంగా ముందుకు సాగుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కవిత విమర్శించారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులు ఆశించిన ప్రయోజనాలు అందుకోవడం లేదని ఆరోపించారు. పేదలకు

2

## జొన్న రైతు కుటుంబాన్ని పరామర్శించనున్న కేటీఆర్

-ఆదిలాబాద్ పర్యటనలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు
-నేరడిగొండలో ఘన స్వాగతం
-రైతు కుటుంబానికి భరోసా



ఆదిలాబాద్, జూన్ 20 (మన ప్రజాప్రతినిధి): జొన్న పంటను విక్రయించలేక మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం పొన్న గ్రామానికి చెందిన రైతు నుగురే పాండురంగ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శనివారం ఆదిలాబాద్ జిల్లాకు చేరుకున్నారు. రైతు కుటుంబానికి అండగా నిలిచి వారి సమస్యలను తెలుసుకునేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. పొన్న గ్రామానికి వెళ్తున్న క్రమంలో నేరడిగొండ వద్ద కేటీఆర్‌కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. బోథ్ నియోజకవర్గ శాసనసభ్యుడు అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై స్వాగతం తెలిపారు. కేటీఆర్ రాకతో ఆ ప్రాంతంలో రాజకీయ సందడి నెలకొంది. జొన్న పంటకు సరైన ధర

2

## ప్రవాస కన్నడిగులతో ముఖ్యమంత్రి భేటీ



-ప్రపంచవ్యాప్తంగా కన్నడ సమాజంతో బంధం బలోపేతం
-అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపు
-జ్ఞానం, అనుభవాన్ని రాష్ట్రానికి వినియోగిస్తాం

బెంగళూరు, జూన్ 20 (మనప్రజాప్రతినిధి): ప్రపంచంలోని 30 దేశాలకు చెందిన ప్రవాస కన్నడిగుల ప్రతినిధి బృందం కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను విధానసౌధలో మర్యాదపూర్వకంగా కలిసింది. ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కే.హెచ్. మునియప్ప నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. ప్రవాస కన్నడిగులు తమ అనుభవాలు, అభిప్రాయాలను రాష్ట్ర

3

# వర్షపు నీటి సంరక్షణ.. భవిష్యత్తుకు భరోసా

మెదటి పేజీ తరువాయి



కాలువల ద్వారా సముద్రంలో కలిసిపోతుండగా భూగర్భ జలాలు మాత్రం ప్రమాదకర స్థాయిలో తగ్గిపోతున్నాయి. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, నీటి అధిక వినియోగం కారణంగా భవిష్యత్తులో నీటి సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఒకప్పుడు గ్రామాల్లో కొద్ది అడుగుల లోతులోనే నీరు లభించేది. ప్రస్తుతం బోర్లు వందల అడుగుల లోతుకు వెళ్లినా నీరు అందని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా కాంక్రీటు రోడ్లు, భవనాల కారణంగా నేరుగా మురుగు కాలువల్లోకి వెళ్లిపోతోంది. దీంతో భూగర్భ జలాల పునరుత్పత్తి దెబ్బతింటోంది. నీటి కొరత ప్రభావం కేవలం తాగునీటికే పరిమితం కాకుండా వ్యవసాయం, పరిశ్రమలు, పర్యావరణ వ్యవస్థలపై కూడా పడుతోంది. అందువల్ల నీటి సంరక్షణను అత్యవసర అంశంగా పరిగణించాల్సిన అవసరం ఉంది.వర్షపు నీటి సంరక్షణకు పెద్దగా ఖర్చు అవసరం లేదు. ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని ట్యాంకుల్లో నిల్వ చేయడం లేదా ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి మళ్లించడం ద్వారా వేల లీటర్ల నీటిని ఆదా చేయవచ్చు. ప్రతి ఇంటిలో, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో, విద్యాసంస్థల్లో ఈ విధమైన ఏర్పాట్లు చేస్తే భూగర్భ జలాల స్థాయి గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అనేక రాష్ట్రాల్లో ఇప్పటికే వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను తప్పనిసరి చేస్తూ చర్యలు చేపడుతున్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన అవసరం ఉంది.నీటి సంరక్షణలో చెరువులు, కుంటలు, వాగుల పాత్ర కూడా ఎంతో కీలకం. గతంలో గ్రామాల్లో చెరువులు వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంచేవి. ప్రస్తుతం ఆక్రమణలు, నిర్లక్ష్యం కారణంగా అనేక జలవనరులు కనుమరుగవుతున్నాయి. వాటి పునరుద్ధరణకు ప్రత్యేక చర్యలు అవసరం. జలవనరులను కాపాడటం ద్వారా మాత్రమే భవిష్యత్తులో నీటి భద్రత సాధ్యమవుతుంది. స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు.వర్షపు నీటి ప్రతి చుక్క విలువైనదే. నేడు వృథా చేస్తున్న నీరే రేపటి తరాలకు అవసరమయ్యే అమూల్య సంపద. నీటి సమస్యను కేవలం ప్రభుత్వాల బాధ్యతగా కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలి. ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయడం, నీటి వృథాను అరికట్టడం, జలవనరులను పరిరక్షించడం ద్వారా మాత్రమే నీటి సంక్షోభాన్ని ఎదుర్కోవచ్చు. భవిష్యత్తు తరాలకు నీటి భద్రత కల్పించాలంటే వర్షపు నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాల్సిన సమయం ఆసన్నమైంది.

# యోగాంధ్రకు ఘన శ్రీకారం

మెదటి పేజీ తరువాయి



నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఆరోగ్యకర జీవన విధానానికి యోగా ఎంతగానో దోహద పడుతుందనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఉండవల్లి గుహల వద్ద నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ కలిసి యోగాసనాలు వేశారు. వేలాది మంది సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాకు స్థానం కల్పించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన బాబా రాందేవ్ చంద్రబాబును ప్రశంసలతో ముంచెత్తారు. దేశంలో అత్యంత దూరదృష్టి కలిగిన నాయకుల్లో చంద్రబాబు ఒకరని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను సమానంగా చూసే నాయకత్వ లక్షణాలు చంద్రబాబులో ఉన్నాయని, అందుకే ప్రజలు ఆయనపై ప్రత్యేక విశ్వాసం ఉంచుతున్నారని వ్యాఖ్యానించారు.రాజధాని అమరావతి గురించి కూడా రాందేవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అమరావతి పవిత్రమైన భూమి అని, భవిష్యత్తులో ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగే సామర్థ్యం దీనికి ఉందని అన్నారు. ప్రకృతి, అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ అమరావతిని తీర్చిదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పచ్చదనం, ఆధునిక నిర్మాణాల సమన్వయంతో ఈ ప్రాంతం ప్రత్యేక ఆకర్షణగా మారుతుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ప్రకృతి సంపద గురించి ప్రస్తావించిన రాందేవ్, రాష్ట్రంలోని పండ్ల తోటలు, వ్యవసాయ సంపద ఎంతో గొప్పవని అన్నారు. ఇక్కడ పండే మామిడికాయలు, అరటిపండ్లు సహజ రుచులతో ప్రత్యేక గుర్తింపు పొందాయని చెప్పారు. ప్రకృతిని ఆస్వాదించాలనుకునే వారికి ఆంధ్రప్రదేశ్ ఉత్తమ గమ్యస్థానంగా మారే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.యోగా మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో విడదీయరాని భాగమని రాందేవ్ స్పష్టం చేశారు. ఆరోగ్యవంతమైన జీవితం, మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో అవసరమని చెప్పారు. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే భావనతో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. యోగాను ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరువ చేయాలన్న లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

# క్రీడలతోనే విద్యార్థుల సమగ్ర వికాసం

మెదటి పేజీ తరువాయి




మేడ్చల్–మల్కాజిగిరి, జూన్ 20 (మనప్రజాప్రతినిధి): మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ తూంకుంటలోని పల్లవి విద్యాలయం లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫుట్‌బాల్ మైదానాన్ని శాసన మండలి సభ్యుడు మల్క కొమురయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడలు, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం వంటి అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే భావనకు క్రీడలే బలమైన పునాదిగా నిలుస్తాయని ఈటల రాజేందర్ అన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కాపాడటంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు అలవడతాయని వివరించారు. ఫుట్‌బాల్ మైదానం వంటి వసతులు యువతను చెడు అలవాట్లు, వ్యసనాల బారిన పడకుండా కాపాడగలవని అభిప్రాయపడ్డారు.భారతదేశం ప్రాచీన నాగరికత, సంస్కృతి, విద్యా సంప్రదాయాలకు నిలయమని ఆయన పేర్కొన్నారు. యోగా భారతీయ జీవన విధానంలో అంతర్భాగమని, ప్రపంచవ్యాప్తంగా దానికి లభిస్తున్న ఆదరణ దేశ గౌరవాన్ని మరింత పెంచిందన్నారు. ప్రతి పాఠశాలలో యోగా సాధనకు ప్రాధాన్యం కల్పించి విద్యార్థులలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. నేటి సమాజంలో ఒత్తిళ్లు, ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యతో పాటు యోగా, క్రీడలు, నైతిక విలువలు కూడా అవసరమని ఈటల రాజేందర్ అన్నారు. సంపద, హోదా, అధికారం శాశ్వతం కాదని, జీవితంలో మనశ్శాంతి అత్యంత విలువైనదని పేర్కొన్నారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే మానసిక స్థైర్యం విద్యార్థుల్లో పెంపొందాలని ఆకాంక్షించారు.పిల్లలు కేవలం కుటుంబాల ఆస్తి మాత్రమే కాదని, దేశ సంపద అని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశంగా భారత్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు. విద్యార్థుల విజయాన్ని కేవలం మార్కులతో కొలవకూడదని, ఆత్మవిశ్వాసం, స్వయం సమర్థత, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు పెంపొందించడం మరింత ముఖ్యమని వివరించారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ తగ్గిపోతున్న కారణంగా పెద్దల అనుభవాలు, జీవన పాఠాలు పిల్లలకు దూరమవుతున్నాయని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించే వారిగానే కాకుండా విద్యార్థులకు జీవన విలువలు నేర్పే మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశాఖకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక

మెదటి పేజీ తరువాయి



జరుగుతున్న తొలి స్నాతకోత్సవం కావడంతో ఈ కార్యక్రమానికి విశేష ప్రాధాన్యత ఏర్పడింది. రాష్ట్రపతి స్వయంగా హాజరై విద్యార్థులకు పట్టాలు అందజేయనున్న నేపథ్యంలో విశ్వవిద్యాలయ వర్గాల్లో ఉత్సాహం నెలకొంది. ఈ స్నాతకోత్సవంలో 2021 నుంచి 2026 విద్యా సంవత్సరాల మధ్య వివిధ విద్యా కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసిన సుమారు 400 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయనున్నారు. గిరిజన ప్రాంతాల నుంచి వచ్చి ఉన్నత విద్యను పూర్తిచేసిన విద్యార్థులకు ఇది చిరస్మరణీయ ఘట్టంగా నిలవనుంది. విద్యా రంగంలో తమ ప్రతిభను నిరూపించుకున్న యువతకు రాష్ట్రపతి చేతుల మీదుగా పట్టాలు అందడం గొప్ప గౌరవంగా భావిస్తున్నారు.విద్యా ప్రగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కూడా ఈ సందర్భంగా సత్కరించనున్నారు. వివిధ విభాగాల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన 15 మంది విద్యార్థులకు స్వర్ణ పతకాలు ప్రదానం చేయనున్నారు. ఈ పురస్కారాలు విద్యార్థుల కృషికి గుర్తింపుగా నిలవడంతో పాటు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయడానికి ప్రోత్సాహాన్ని అందించనున్నాయి. కార్యక్రమానికి రాష్ట్రపతితో పాటు రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, కేంద్ర విద్యాశాఖ మంత్రి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కూడా హాజరుకానున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు కూడా పాల్గొననున్నారు. ఒకే వేదికపై దేశ, రాష్ట్ర స్థాయి ప్రముఖులు హాజరవుతుండటంతో ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా మారింది.దేశ ప్రథమ పౌరురాలి పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. కార్యక్రమ ప్రాంగణం, ప్రయాణ మార్గాలు, బస ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయనున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ ప్రత్యేక ప్రణాళికతో భద్రతను పర్యవేక్షించనుంది. రాకపోకల నిర్వహణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రపతి పర్యటనతో ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు లభించే అవకాశం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతున్న ఈ విద్యాసంస్థకు తొలి స్నాతకోత్సవం ఒక చారిత్రక ఘట్టంగా నిలవనుంది. విద్యా రంగంలో గిరిజన యువత సాధిస్తున్న పురోగతిని దేశానికి చాటిచెప్పే వేదికగా ఈ కార్యక్రమం మారనుంది

# జొన్న రైతు కుటుంబాన్ని పరామర్శించనున్న కేటీఆర్

మెదటి పేజీ తరువాయి



లభించకపోవడం, విక్రయించడంలో ఎదురైన ఇబ్బందుల కారణంగా రైతు పాండురంగ్ తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, రైతు కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా కల్పించేందుకు కేటీఆర్ ముందుకు వచ్చారు.పొన్న గ్రామానికి చేరుకున్న అనంతరం కేటీఆర్ బాధిత కుటుంబ సభ్యులను కలిసి వారి సమస్యలను తెలుసుకోనున్నారు. రైతు మరణానికి దారితీసిన పరిస్థితులపై వివరాలు సేకరించడంతో పాటు కుటుంబానికి పార్టీ తరఫున సంఘీభావం ప్రకటించనున్నారు. ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజల ముందుకు తీసుకురావడమే తమ లక్ష్యమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు, కొనుగోలు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రైతుల సంక్షేమం కోసం తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేస్తున్నారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు కుటుంబానికి న్యాయం జరగాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు. రైతుల సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకత్వం ప్రకటించింది

# కార్మికుల సమస్యలపై కవిత ఆగ్రహం

మెదటి పేజీ తరువాయి




గృహాలు, సంక్షేమ పథకాల అమలులో కూడా ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా అభివృద్ధిపై కూడా ఆమె పలు సూచనలు చేశారు. రహదారులు, వంతెనలు, బాహ్య వలయ రహదారి నిర్మాణం, భూసేకరణ బాధితులకు నష్టపరిహారం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఓపెన్ కాస్ట్ గనుల కోసం భూములు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కొమరవెల్లి రైల్వే స్టేషన్ ను త్వరలో ప్రారంభిస్తాం బిజెపి ఎంపీ కే.లక్ష్మణ్








మన ప్రజాప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి, జనగామ నియోజక వర్గం :జనగామ నియోజక వర్గం.సిద్దిపేట జిల్లా,కొమురవెల్లి మండలం లో కొత్త పల్లి నుండి మనోహరాబాద్ నూతన కొమురవెల్లి రైల్వే స్టేషన్ ను బీజేపీ ఎంపీ,రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్ సందర్శించారు.... రైల్వే స్టేషన్ పనులు పరిశీలించారు.అనంతరం కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ..ఆరు కోట్ల రూపాయలు వ్యయం తో నిర్మించిన రైల్వే స్టేషన్ త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. మల్లన్న భక్తుల కోరిక మేరకే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేశారని అన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసి మోడీ ఎంతో మేలు చేశారని తెలిపారు.రాష్ట్ర నలుమూల నుండి భక్తులు ఎంతో ఇబ్బంది పడుకుంటూ వస్తున్నారని,అది దృష్టిలో ఉంచుకొని భక్తులకు మోడీ మేలు చేశారని వాపోయారు.. మల్లన్న ఆలయం ఇంకా అబివృద్ధ చెందాలని ఇక్కడికి వచ్చే భక్తుల కు ఎలాంటి అసౌకర్యాలు ఉండుద్దని అన్నారు.. రైల్వే స్టేషన్ ను త్వరలోనే ప్రారంభిస్తామని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామని తెలిపారు.. . ఇంకా ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట, జనగామ జిల్లా అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# ప్రవాస కన్నడిగులతో ముఖ్యమంత్రి భేటీ


తరువాయి భాగం

ప్రభుత్వంతో పంచుకున్నారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కన్నడ సమాజంతో రాష్ట్ర ప్రభుత్వం మరింత బలమైన అనుబంధాన్ని కొనసాగించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. విదేశాల్లో స్థిరపడిన కన్నడిగుల జ్ఞానం, నైపుణ్యం, అనుభవాన్ని రాష్ట్రాభివృద్ధికి వినియోగించుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రవాస భారతీయులు తమ తమ రంగాల్లో సాధిస్తున్న విజయాలు కర్ణాటకకు గర్వకారణమని ఆయన అన్నారు. సాంకేతికత, విద్య, పరిశ్రమలు, వైద్యం, వ్యాపారం వంటి రంగాల్లో వారు సంపాదించిన అనుభవం రాష్ట్ర పురోగతికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.ప్రపంచంతో మరింత అనుసంధానమైన, ఆర్థికంగా బలమైన కర్ణాటక నిర్మాణంలో ప్రవాస కన్నడిగుల భాగస్వామ్యం కీలకమని డీకే శివకుమార్ పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న కన్నడిగుల సమస్యలు, అవసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. ప్రతినిధి బృందం సభ్యులు కూడా రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల్లో రాష్ట్రంతో కలిసి పనిచేయాలనే ఆసక్తిని వ్యక్తం చేశారు.ఈ సమావేశం ద్వారా ప్రవాస కన్నడిగులు, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అనుబంధం మరింత బలోపేతం కానుందని భావిస్తున్నారు. కర్ణాటకను ప్రపంచ స్థాయిలో మరింత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పరస్పర సహకారం కొనసాగుతుందని సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

# ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అందె అశోక్ కు ఘన సన్మానం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజక వర్గం: జనగామ నియోజక వర్గం.సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కామ్రేడ్ అందె అశోక్ ను చేర్యాల మండల సిపిఐ నాయకులు,కార్మికులు కలిసి కార్యాలయంలో శనివారం శాలువాతో ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులై గత ఇరవై సంవత్సరాలుగా విద్యార్థి,యువజన,కార్మిక,ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎన్నో పోరాటాలు నిర్వహించాడని అన్నారు.ఆయన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్ష పదవి అప్పగించిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వారు భవిష్యత్తులో కార్మికుల పక్షాన పోరాడి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.సన్మానించిన వారిలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య,కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య,మహిళా సమైక్య జిల్లా నాయకురాలు పొన్నబోయిన మమత, సుంకోజు రజిత,ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు గూడెపు సుదర్శన్,మనేపల్లి కిష్టయ్య,గూడె పెంటయ్య,శ్రీనివాస్ రెడ్డి,మల్లేశం,రాజు, పాల్గొన్నారు.


# రైతుబంధు అమలులో కేసీఆర్‌కు సాటి ఎవరూ లేరు

- రైతుల కోసం ఢిల్లీలో పోరాడిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిది
- ఐదు సార్లు రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది
- రూ.29,300 కోట్ల రైతు భరోసా బకాయిలు వెంటనే చెల్లించాలి
- కసీఆర్ హయాంలో రైతుకు గౌరవం..కాంగ్రెస్ హయాంలో నిరాశ
- రైతు సంక్షేమంలో బీఆర్ఎస్ రికార్డులను కాంగ్రెస్ చేరుకోలేకపోయింది
- రైతు భరోసాపై ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతోంది..
- రైతు కూలీలు, కౌలు రైతుల హామీలు ఏమయ్యాయి?
- ప్రతి ఎకరాకు ఐదు వేల పెట్టుబడి సాయం వెంటనే ఇవ్వాలి
- ంతు వ్యతిరేక విధానాలను వెంటనే నిలిపివేయాలి
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండ గట్టిన ఎమ్మెల్యే పల్లా




మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వ్యవసా య రంగం, రైతు భరోసా (రైతుబంధు),రైతు భీమా,కొనుగోలు అమ లులో ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగడుతూ గత బీఆర్ఎస్ ప్రభు త్వ సాధనలను,రైతుల పట్ల చూపిన ఆదరణను ఈ సందర్భంగా గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో వర్షాలు పడటానికి మూడు నెలల ముందే యూరి యా,విత్తనాలు,వ్యవసాయానికి సంబంధించిన అన్ని అవసరాలపై ముందస్తు రివ్యూలు జరిగాయి.ఒక సంవత్సర కాలంలో ఏ విధంగా సాగు చేయాలనే దానిపై వ్యవ సాయ శాఖ మంత్రి గారు స్వయంగా ప్రతి జిల్లా,ప్రతి నియోజకవర్గానికి వెళ్లి మీటింగ్‌లు పెట్టారని, ఏ విత్తనాలు వేసుకోవాలి, ఏ విధంగా సాగు లో మార్పులు చేసుకోవాలనే విషయాలను రైతులకు క్షుణంగా తెలియ జేశారని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం వరి కొనే పరిస్థితి లేదని చెప్పినప్పుడు,గతంలో కెసిఆర్ గారు స్వయంగా చొరవ తీసుకున్నారని ఆయన వివరించారు.మంత్రులు,అధికారుల చేత అనేకసార్లు రిప్రజెంటేషన్లు ఇప్పించడ మే కాకుండా,తానే స్వయంగా ప్రధానమంత్రి,కేంద్ర మంత్రులతో మాట్లా డారు.దేశ చరిత్రలోనే తొలిసారిగా వ్యవసాయ కొనుగోళ్ల కోసం ఎమ్మె ల్యే లు,మంత్రివర్గం, ఎమ్మెల్సీలు,పార్లమెంట్ సభ్యులందరినీ ఢిల్లీకి తీసుకె ళ్లి ధర్నా చేసి, ఖచ్చితంగా వరి కొనాల్సిందేనని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కొనిపించిన చరిత్ర కెసిఆర్ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు.గత నాలుగు రోజుల నుంచి టీవీల్లో,ఇతర మాధ్యమాల్లో ప్రభుత్వం ఒకటే ప్రకటనలు ఇస్తోంది.రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశా మని రాష్ట్ర ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెప్తోందని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ,వ్యవసాయ శాఖ,కేంద్ర ప్రభు త్వం లేదా ఎఫ్‌సిఐ లెఖల్లోని ఏ గణాంకాలు తీసుకున్నా వాస్తవాలు ఇప్పటికీ స్పష్టంగా తెలుస్తాయి.తెలంగాణ వచ్చిన కొత్తలో (2014 లో) యాసంగి, వానాకాలం రెండు పంటలకు కలిపి ఎఫ్‌సిఐ కోసం కొన్నది కేవలం ఇరవై నాలుగు లక్షల ఇరవై తొమ్మిది మెట్రిక్ టన్నులు మాత్రమేనని,కానీ ఆ తర్వాత క్రమక్రమంగా దాన్ని పెంచుకుంటూ పోయామని చెప్పారు.రైతులకు ఉచిత కరెంటు, సాగునీరు,విత్తనాలు, ఎరువులను సమ యానికి అందించడంతో పాటు,ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా కెసిఆర్ ప్రభుత్వం పెట్టుబడి సాయాన్ని అందించిందని కొనియాడారు.భారతదేశ చరిత్రలోనే కాదు, ప్రపంచ చరిత్రలోనే రైతు దగ్గర నుంచి సిస్తు (పన్ను) వసూలు చేయడం చూశాం కానీ, రైతుకు పెట్టుబడి సాయం అందించిన ఏకైక ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమే...పదకొండు విడతలుగా డేబై లక్షల మంది పట్టాదారులైన రైతులకు ఎలాంటి బహిరంగ సభలు,ఆర్భాటాలు, వ్యవసాయ శాఖ ప్రకటనలు లేకుండా.. అర్హులైన ప్రతి ఒక్కరికీ డే బై రెండు వేల కోట్లను నేరుగా ఖాతాల్లో వేసిన ఘనత కెసిఆర్ దని గుర్తు చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేపు వేస్తాం..ఎల్లుండి వేస్తాం అంటూ ఇప్పటివరకు మూడు సార్లు రైతులను మోసం చేసిందని ఆయన ఆరో పించారు.2024 వానాకాలంలో ఇవ్వాల్సిన మొత్తం సాయాన్ని పూర్తిగా ఇవ్వ లేదు.2025 లో కేవలం మూడు ఎకరాల లోపు ఉన్నవారికి మాత్రమే ఇచ్చారు.యాసంగిలో కూడా సిద్దిపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఓపెనింగ్ మీటిం గ్‌లో ఒకసారి,జగిత్యాల మీటింగ్‌లో కెసిఆర్ గర్జించిన తర్వాత మరోసారి..ఇలా కేవలం రెండు ఎకరాల లోపు వారికి మాత్రమే బటన్ నొక్కి నిధులు విడుదల చేశారని దుయ్యబట్టారు.రెండున్నరేళ్ల కాలంలో ఐదు సార్లు ఇవ్వాల్సిన సాయాన్ని ఒక్కసారి పూర్తిగా ఎగ్గొట్టి,మిగతా సమయాల్లో మూడు ఎకరాలకు,రెండు ఎకరా లకు పరిమితం చేశారని మండిపడ్డారు.ఈ ఐదు విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రికార్డు స్థాయిలో ఇరవై తొమ్మిది వేల మూడు వందల కోట్లు బాకీ పడింది.ఇవాళ వస్తుంది,రేపు వస్తుందని రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ మంత్రులు పెద్ద పెద్ద మీటింగ్‌లు పెట్టి అందరినీ తిడుతూ, రైతులకు ఏదో చేస్తున్నట్లు ఏతుల మాటలు (గొప్పలు) మాట్లాడు తున్నారు. కానీ ఇది 'రైతుబంధు భరోసా బాగోతం' అని రైతులకు బాగా తెలుసన్నారు.గతంలో కెసిఆర్ రెండు పంటలకే కాదు..మూడు పంటలకు ఇవ్వాలని మాట్లాడిన వారు, ఇప్పుడెందుకు ఇవ్వడం లేదు? మూడు పంటలు ఎందుకు పండించడం లేదని ప్రశ్నించారు.కౌలు రైతులకు, రైతు కూలీలకు పన్నెండు వేలు ఇస్తామని,సొంత రైతులకు రైతు భరోసా ఇస్తామని హామీలు ఇచ్చారని,కానీ ఇప్పుడు కౌలు రైతుల ముచ్చటే లేదు..రైతు కూలీల ఊసే లేదు..పైగా ఉన్న రైతులకే కోతలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.నోరు ఉందని ఇష్టమొచ్చినట్లు తిడితే సరిపోదు..క్షేత్రస్థాయిలో ఎవరు దివానో రేపు మధిరలో మీరే చూసుకుంటారని హెచ్చరించారు.కెసిఆర్ ఇచ్చినట్లుగా ప్రతి ఎకరా భూమికి ఐదు వేల వేల చొప్పున పెట్టుబడి సాయం వెంటనే విడుదల చేయాలని డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# డిజిటల్ లిటరసీ, ఏఐ నైపుణ్యంతో...ఉజ్వల భవిష్యత్తు




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా: డిజిటల్ లిటరసీ, ఏఐ కోర్స్ శిక్షణ సర్టిఫికెట్స్ పంపిణీ ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణతో నాణ్యమైన విద్య.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ డిజిటల్ లిటరసీ, ఏఐ కోర్సు శిక్షణ నైపుణ్యంతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో ఈఎంసీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు 9,10 వ తరగతి తరగతి విద్యార్థుల కోసం ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక డిజిటల్ లిటరసీ, ఏఐ కోర్సు శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏఐ కోర్సు సిలబస్ పుస్తకాలతో కంప్యూటర్ ఆపరేటింగ్, చాట్ జిపిటి, ఏఐ స్కిల్స్ అప్లికేషన్, డిజైన్ థింకింగ్, మేకింగ్ ఆఫ్ కోడింగ్, పెయింటింగ్, విషయాలను విద్యార్థులు నేర్చుకోవడం వలన సబ్జెక్టు విషయాలకు అన్వయించుకుని, సాఫ్ట్వేర్ రంగంలో ఉజ్వల భవిష్యత్తును సాధించవచ్చునని పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులను ప్రత్యేకంగా కంప్యూటర్ విభాగంనకు సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని విద్యార్థులతో పరిశీలించి, ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టినారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసినారు. పాఠశాలలో జరుగుతున్న నూతన అడ్మిషన్ల డెస్క్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ సంతోష్ కిరణ్ , ఎం ఈ ఓ సలీం షరీఫ్,పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి. మార్కండేయ, డిజిటల్ లిటరసీ, ఏఐ శిక్షణ మాస్టర్స్ ధీరజ్, రవితేజ, నాని, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# చేర్యాల మండలంలో పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా



మనప్రజాప్రతినిధిదినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం.చేర్యాల పట్టణ కేంద్రంలోని జీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం జరిగిన దూల్మిట్ట మండలం లింగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ ముక్క కనకయ్య కుమార్తె ప్రణిత వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.అలాగే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాంభోజు వెంకటేశ్వర్లు కుమారుడు అవినాష్ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూ వరులను ఎమ్మెల్యే పల్లా,ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం కొనసాగాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధ ఆజ్ఞలు సెక్షన్ 144 అమలు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా: సూర్యాపేట పట్టణం నీట్ పరీక్ష జరగనున్న సూర్యాపేట పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పరీక్షా కేంద్రం వద్ద ఈరోజు జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్ పరీక్ష నిర్వహణ ఏజెన్సీ చూపిన నిబంధన ప్రకారం పరీక్షకు హాజరు కావాలి. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఐపిఎస్ జూన్ 21వ తేది ఆదివారం రోజున సూర్యాపేట జిల్లా పరిధిలో నిర్వహించే రీ-నీట్ పరీక్షల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పరీక్ష కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ సంబంధిత అధికారులతో కలిసి భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధ ఆజ్ఞలు సెక్షన్ 144 (163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ నరసింహా ఐపిఎస్ తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తుతో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడిన, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎన్ టి ఏ చూపిన నిబంధనల ప్రకారం హాజరు కావాలని సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫైర్ సంబంధ వస్తువులు, సెల్ ఫోన్స్ అనుమతి లేదు అని అన్నారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి ప్రసన్నకుమార్, సిఐ వెంకటయ్య, ప్రభుత్వ కళాశాల ఉపాధ్యాయులు, నీట్ పరీక్ష నిర్వహణ సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ఘోర వైఫల్యం

**-కొనే శక్తి లేకే కొత్త కొత్త**
**నిబంధనలు పెడుతుంది**
**-పంట ఏది వేయాలో చెప్పే ప్రభుత్వం.. కొనుగోలు మాత్రం చేయదా?**
**-వరంగల్ డిక్లరేషన్ హామీలన్నీ కాంగ్రెస్ గాలికొదిలేసింది**
**-రైతుకు బోనస్ లేదు.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు**
**-రైతు పండించిన పంటను కొనలేక చేతులెత్తేసిన ప్రభుత్వం**
**-ఆంక్షలతో రైతును అణగదొక్కే కుట్ర జరుగుతోంది**
**-రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదు**
**-జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**





మనప్రజాప్రతినిధి దినపత్రిక, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజక వర్గం.హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ధాన్యం కొనుగోలు ,బోనస్ చెల్లింపులపై ఎమ్మె ల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ స్వయంగా హామీ ఇచ్చి,కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా స్పష్టంగా పొందుపరిచారని గుర్తు చేశారు.ఆనాడు దొడ్డు వడ్లకు క్వింటాలుకురెండు వేల నూట ఎనబై మూడు సన్న వడ్లకు రెండు వేల రెండు వందల మూడు రూపాయల ధర ఉన్నప్పటికీ,వరితో పాటు అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని విమర్శించారు.దొడ్డు వడ్లను పూర్తిగా పక్కనపెట్టి, కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తా మని చెప్పడం రైతులను మోసం చేయడమే.సన్న వడ్లకే బోనస్ ఇస్తామని ప్రకటించినా,గత రెండు సీజన్లలో రైతులకు చెల్లించాల్సిన ఎనమిది వందల కోట్ల నుంచి పన్నెండు వందల కోట్ల వరకు బోనస్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకుండా నిలిపివేసిందని ఆరోపించారు.ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోల వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది.జనవరిలో కేవలం ఎనమిది రకాల సన్న వడ్లనే సాగు చేయాలంటూ జీవో జారీ చేసి,తర్వాత బడ్జెట్ సమావేశాల్లో ముప్పై మూడు రకాల సన్న వడ్లు సాగు చేసు కోవచ్చని చెప్పి ఇప్పుడు మళ్లీ ఏడు రకాలకే పరిమితం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం సూచిస్తున్న ఏడు రకాల విత్తనాలు మార్కెట్లో అందుబా టులో లేవు. ముఖ్యంగా బీపీటీ-520 రకం చీడపీడలను తట్టుకోలేకపో తుందని, దిగుబడి కూడా తక్కువగా ఉంటుంది.రైతులకు బోనస్ ఇవ్వడం ఇష్టం లేక,ధాన్యం కొనుగోలు చేసే సామ ర్థ్యం లేకనే ఇలాంటి ఆంక్షలు పెడుతున్నారని విమర్శించారు.రైతులను అమాయకులుగా భావించి ప్రభుత్వం మోసం చేయాలని చూస్తోంది. కానీ రైతులు అన్నింటినీ గమనిస్తున్నారని హెచ్చరించారు.బోనస్ పేరుతో బోగస్ చేశారు. రైతుబంధు పెంచుతామని చెప్పి ఉన్నదాన్నే తగ్గించారు. రైతు భీమా ప్రీమియంలు కూడా సక్రమంగా చెల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు మళ్లీ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతు సమస్యలపై వ్యవసాయ కమిషన్, సంబంధిత మంత్రులు స్పందించడం లేదని విమర్శించారు.వరంగల్‌లో హామీలు ఇచ్చిన రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.వ్యవసాయ కమిషన్ బోనస్ నిలిపివేయాలి. పంటల విస్తీర్ణం తగ్గిం చాలని, యూరియా వినియోగాన్ని పరిమితం చేయాలని సిఫార్సు చేయడం దారుణమని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ రంగం గణనీయం గా అభివృద్ధి చెందింది. రైతు ఆత్మహత్యలను భారీగా తగ్గించగలి గామని పేర్కొన్నారు.ప్రత్యామ్నాయ పంటలు వేయమని చెప్పే ప్రభుత్వం, వాటిని కొను గోలు చేసే హామీ మాత్రం ఇవ్వడం లేదని విమర్శించారు.రైతులకు కావాల్సిన కరెంటు, ఎరువులు,మద్దతు ధరలు కల్పించ లేని ప్రభుత్వం,ఏ పంట వేయాలో కూడా ఆదేశించడం దారుణం..రైతులు తమకు అనుకూలమైన పంటలను సాగు చేసుకునే హక్కు కలిగి ఉన్నారు.ప్రభుత్వం వాటిని తప్పనిసరిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. రైతాంగ పోరాటాలకు పూర్తి మద్దతు ఇస్తుందని డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి,స్పష్టం చేశారు.

# ఎంపీ చామలని మర్యాద పూర్వకంగా కలిసిన చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్లు




మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేర్యాల పురపాలకానికి నగర అభివృద్ధిలో భాగంగా మంజూరైనటు వంటి పదిహేను కోట్లు నిధులు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేయడం జరిగినది. దీంట్లో భాగంగా గతంలో పాలకమండలి లేనందున అధికారులు అభివృద్ధి పనులు అన్ని వార్డులకు లేనందున సుమారు ఐదున్నర కోట్లు పట్టణంలోని పన్నెండు వార్డ్ లకు సంబంధించిన అభివృద్ధి పనులు మార్పులు పాలకమండలి కౌన్సిల్లో చేసిన తీర్మానాన్ని గౌరవ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ద్వారా రాష్ట్ర మున్సిపల్ సెక్రెటరీ కి తీర్మానం ప్రతిని పంపించి వెంటనే మంజూరు చేయమని కోరడం జరిగినది. ఎంపీ ని కలిసిన వారిలో కౌన్సిలర్లు కొమ్ము రాజేశ్వరి నర్సింగరావు,పోతుగంటి ప్రసాద్,వెలుగుల దుర్గయ్య, ఎండి ఖాజా,పచ్చిమడ్ల పరశురాములు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు
## విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాల పంపిణీ




మనప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామనియోజకవర్గం:జనగామ నియోజకవర్గం.ప్రభుత్వ పాఠశాలల ల్లోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి, ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎం మేడిచేల్మి అయోధ్య,ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు శనిగరం వీరస్వామి అన్నారు.శనివారం స్థానిక ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠ్య,నోట్ పుస్తకాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయుల చేత చక్కటి విద్య బోధన లభిస్తుందని,రాష్ట్ర ప్రభుత్వం రెండు జతల దుస్తులు,మధ్యాహ్న భోజనం,విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందే పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలను ఉచితంగా అందిస్తుంద న్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలతో పాటు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీపీసీ పీఆర్ఓ అందే అశోక్, ఉప సర్పంచ్ కడారి పల్లవి భాస్కర్,జూపల్లి కార్తీక్ రెడ్డి,ఉపాధ్యాయులు దాసరి సమ్మయ్య,నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, ఉప్పల ప్రేమ్ కుమార్, సీహెచ్ దేవయ్య,బండి సరోజినీ దేవి,ఉడుత రజిత,విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని ప్రసాద్ పథకంలో చేర్చాలని విజ్ఞప్తి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజక వర్గం. కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దర్శనార్థం విచ్చేసిన బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ ని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రంగా పేరుగాంచిన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రసాద్ పథకంలో చేర్చాలని కోరారు.ప్రసాద్ పథకం ద్వారా ఆలయ పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి,భక్తులకు మెరుగైన సౌకర్యాలు,పర్యాటక రంగ ప్రోత్సాహం,ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని అదేవిధంగా,కొమురవెల్లి దేవస్థానం మరింత అభివృద్ధి చెందేందుకు,దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డాక్టర్ కె.లక్ష్మణ్ ని మహాదేవుని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొచ్చు ఎల్లయ్య యాదవ్,మల్లం బాలయ్య, జనగాం శ్రీకాంత్,చింతల పరుశరాములు,ఎరుపుల రాజు,ఉప్పల వంశీకృష్ణ, గుండ మహేష్,గొల్లపల్లి శ్రీనివాస్,గోదల నవీన్,శీను మరియు చింతల రమేష్ పాల్గొన్నారు.

# నాగపురి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలోని నాగపురి ప్రాథమిక పాఠశాలలో వేద పండితులు సాగర్ చేతుల మీదుగా ఒకటవ తరగతిలో నూతనంగా చేరిన ఇరవై రెండు మంది విద్యార్థులకు శనివారం సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిన్నింటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం,ఉచితంగా రెండు జతల దుస్తులు, విద్యార్థులకు అందిస్తున్నామని, విద్యార్థులను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండమీది సంతోషి కరుణాకర్, ఉపాధ్యాయులు కొన్నే భవాని,బోకూరి బాల్ రెడ్డి,బొల్లం సంపత్, ఓరుగంటి శ్వేత, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.


# ఆలింపూర్ ప్రభుత్వ పాఠశాల ఎదుట డ్రైనేజీ పనులు ప్రారంభించిన డీఈ రాజారాం



మన ప్రజాప్రతినిధి దినపత్రిక, బచ్చన్నపేట, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం. బచ్చన్నపేట మండలం, ఆలింపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఎదుట ఉన్న ఓపెన్ డ్రైనేజీ పనులు చాలా కాలంగా అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థులు,గ్రామ ప్రజలకు ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో, సుమారు రెండు నెలల క్రితం ఇదే ప్రదేశంలో ఓ ఐదేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటనను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు ఈ విషయాన్ని బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన ఎస్ఐ సమస్య తీవ్రతను డిప్యూటీ ఇంజనీర్ రాజారాం దృష్టికి తీసుకువెళ్లగా,ఆయన వెంటనే స్పందించి డ్రైనేజీ పనులను అత్యవసరంగా చేపట్టేలా చర్యలు తీసుకున్నారు.దీంతో పనులు తక్షణమే ప్రారంభమై, భవిష్యత్తులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించేందుకు అవకాశం ఏర్పడింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు డీఈ రాజారాం,చూపిన తక్షణ స్పందనను అభినందిస్తూ,ప్రజా సమస్యల పరిష్కారంలో స్థానిక పోలీసుల చొరవను ప్రశంసించారు.

# రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

## -డ్రైవర్లు,యజమానులపై కేసులు నమోదు.
## -అక్రమ ఇసుక మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు
## బచ్చన్నపేట ఎస్సై శ్రీకాంత్



మన ప్రజాప్రతినిధిదినపత్రిక,బచ్చన్నపేట,జనగామనియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. యాదాద్రి భువనగిరి జిల్లా,తుర్కపల్లి మండలం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా బచ్చన్నపేట మండలానికి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బచ్చన్నపేట పోలీసులు లింగంపల్లి గ్రామం వద్ద పట్టుకొని,వాటి డ్రైవర్లు మరియు యజమానులపై కేసులు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత అనుమతులు పొందిన తరువాత మాత్రమే ఇసుకను తరలించాలి. అక్రమ ఇసుక రవాణా,నిల్వ మరియు విక్రయాల వంటి కార్యకలాపాలను అరికట్టేందుకు మండల ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.అక్రమ ఇసుక రవాణా,నిల్వ, విక్రయాల గురించి ఏవైనా సమాచారం తెలిసిన వెంటనే పోలీసు శాఖకు తెలియజేసి సహకరించవలసిందిగా మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# లోక్ అదాలత్ లో కేసులు సత్వర పరిష్కారం జడ్జి బానోత్ శ్రీరామ్




మనప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజక వర్గం: జనగామ నియోజక వర్గం.శనివారం రోజున చేర్యాల కోర్ట్ జడ్జి శ్రీ. బానోతు శ్రీరామ్ లోక్ అదాలత్ లో (816)ఎనమిది వందల పదహారు కేసులు పరష్కరించారు. వాటిలో ఒకటి సివిల్ కేసు,పదిహేను ఎక్సైజ్ కేసులు,ఇరవై మూడు పోలీస్ కేసులు, మరియు ఇరవై మూడు బ్యాంకు కేసులలో వాది ప్రతివాదులు రాజీ కుదుర్చుకున్నారు.నలబై తొమ్మిది పోలీస్ కేసులలో మరియు ఏడు వందల ఐదు పెట్టి కేసులలో నేరస్తులకు జరిమానా విధించి కేసులు పరిష్కరింపబాడినాయిమొత్తంగా (816)ఎనమిది వందల పదహారు కేసులు పరిష్కారం అయినాయి.అదే విధంగా జడ్జి మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు తగదాలు పడి అనవసరంగా పంతాలకు పోకుండా ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకొని లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోగలరని తెలిపారు.

# ప్రజెంటేషన్ హై స్కూల్లో ఘనంగ అంతర్జాతీయ యోగా దినోత్సవం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. చేర్యాలలో పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రజెంటేషన్ హైస్కూల్ లో శనివారం రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవం మరియు నూతన విద్యా సంవత్సర స్వాగత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ రెవ.సిస్టర్ జ్యోతి, అధ్యక్షత వహించగా,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు యోగా ఆసనాలను ప్రదర్శించి యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు.అనంతరం నూతన విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి మాట్లాడుతూ యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా చేయాలని సూచించారు.అలాగే కొత్త విద్యా సంవత్సరంలో కృషి, క్రమశిక్షణ,పట్టుదలతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి,విద్యా సంవత్సరం విజయవంతంగా సాగాలని కోరుకున్నారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది.

# విద్యార్థులకు చదువుతోపాటు భోజనం వసతిలో ఎలాంటి ఇబ్బంది ఉండదు జిల్లా కలెక్టర్



పాటిస్తూ విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజాప్రతినిధి కొండపాక: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అన్నం, పప్పు, బెండకాయ, సాంబారు, రసం, గుడ్డు లను పరిశీలిస్తూ రసం నాణ్యత మెరుగుపరచాలని పచ్చీపులుసు లాగా చెయ్యకూడదని వంట సిబ్బందిని హెచ్చరించారు. వంట గది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోజు కామన్ డైట్ మెనూ పాటిస్తూ వంట రుచికరంగా పెట్టాలని, విద్యార్థులకు చదువుతో పాటు భోజనం, వసతిలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని ఎస్ఓ ను ఆదేశించారు.ప్రభుత్వ విద్యా సంస్థలలో మెనూ

# ప్రాథమిక పాఠశాల లో అక్షరాభ్యాస



మన ప్రజా ప్రతినిధి కొండపాక: మండల పరిధిలో ని మార్పడగా ప్రాథమిక పాఠశాల లో శనివారం రోజు గ్రామ సర్పంచ్ ఆకారం బాలరాజ్ విద్యార్థులకు, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం లో విద్యార్థుల చేరికలు పెరిగినట్టు , పిల్లలకు అందించే ఆరోగ్యకరమైన భోజనాన్ని, ఇతర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు



మన ప్రజాప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 20:ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం చేగుంటలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమంలో యోగా సాధకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని రాష్ట్ర యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ సీనియర్ ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు కరణం గణేశ్ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చేగుంట గ్రామ సర్పంచ్ స్రవంతి సతీష్ మాట్లాడుతూ ఉదయం కానీ సాయంత్రం కాలకృత్యాలు తీర్చుకొని సాధన చేయవచ్చని, యోగా మిగతా క్రీడల్లో కాకుండా యోగాకు పెద్దగా క్రీడా మైదానం గాని క్రీడా సామాగ్రి గాని అవసరం లేదని గాలి వెల్తురు ఉండి ఆరు గజాల స్థలం ఉంటే సరిపోతుందని, యోగాన్ని చేయడానికి ఆరు సంవత్సరాల పైబడిన వారి నుండి 100 సంవత్సరాలు పైనబడినవారు కూడా చేయవచ్చని తెలిపారు. కరణం గణేష్ రవికుమార్ మాట్లాడుతూ 2014 సంవత్సరంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ప్రపంచ యోగ దినోత్సవం ప్రారంభించారని అప్పటినుంచి ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ప్రతి దేశంలో యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని ఇది భారతీయులందరికీ గర్వకారనమని, యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగాను తప్పనిసరిగా చేయాలని ఆరోగ్యంగా ఉండడమే కాకుండా యోగ వల్ల ఉద్యోగ, ఉపాధి, ఉన్నత చదువులకు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ,జిల్లా పరిషత్ హైస్కూల్ పీడీ శారద, శ్రీ కార్తవీర్యా యోగాశ్రమం యోగా సభ్యులు సంతోష్, పెంట గౌడ్,మనోహర్, శేఖర్ , మహేష్,వెంకటేష్,జిల్లా పరిషత్ హై స్కూల్ఉపాధ్యాయిని,ఉపాద్యాయులు లక్షన్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# ముదిమాణిక్యం గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం
# మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



ప్రజాప్రతినిధి న్యూస్ జూన్ 20 అడవిదేవులపల్లి:ప్రగతి సింగిడి- జనంతో మాట- పల్లె బాట కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి ముదిమాణిక్యం గ్రామంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై గ్రామ ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించడం జరిగింది. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోనే రాత్రి బస చేసి ప్రజలతో మమేకమయ్యారు. శనివారం ఉదయం గ్రామంలో నిర్మాణం పూర్తయిన 16 ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు సొంత ఇంటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్దిదారుల కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరియు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. తదుపరి గ్రామ పర్యటనలో భాగంగా ప్రజల నుంచి సేకరించిన సమస్యలను సమీక్షించి, వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాపాలన అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాభివృద్ధి మరియు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బాలు నాయక్, ఎంపీడీవో మోసన్ బిన్ అహ్మద్, తహసిల్దార్ రాగ్య నాయక్, ఎస్ఐ శేఖర్, సర్పంచ్ రామావత్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ పిల్లి సామ్రాజ్యం-చంద్రయ్య, బండి నాగేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజేవైఎం ఆధ్వర్యంలో యూవ సమ్మేళనం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూన్ 20: మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ అధ్యక్షతన, కేంద్రంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం విజయవంతంగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న యువ సమ్మేళనం“ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్,బిజేవైఎం రాష్ట్ర కార్యదర్శి అరవింద్ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ముఖ్యంగా యువత సాధికారతకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, స్కిల్ ఇండియా మిషన్, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన, మై భారత్, పీఎం ఇంటర్న్‌షిప్ పథకం, నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ , పీఎం–సేతు, పీఎం–దక్ష్, నేషనల్ కెరీర్ సర్వీస్,వంటి అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. అలాగే స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా యువతలో ఆవిష్కరణలకు, పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి విశేష ప్రోత్సాహం లభిస్తోందని తెలిపారు. నేటి యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక అని, వారి శక్తి సామర్థ్యాలను దేశాభివృద్ధి దిశగా వినియోగించుకోవడమే మోదీ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి,,కో కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్,బీజేవైఎం నాయకులు అరవింద్ గౌడ్ అసంబ్లీ కన్వీనర్ల్ కంచం సాయి, పోతారాజు అనిల్ ,జిల్లా యువమోర్చ పదాధికారులు మండల అధ్యక్షులు కార్యక్రమ మండల ఇన్చార్జిలు యువ నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమనికి విచ్చేసి విజయవంతం చేయడం జరిగింది

# వికలాంగుల హక్కుల కోసం గ్రామాలలో వికలాంగుల కమిటీలు
## జిల్లా అధ్యక్షురాలు స్వరూప



మన ప్రజప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట 20:మెదక్ హవేలీ ఘనపూర్ మండలంలోని ఫూజిరెడ్డిపల్లి, వాడి గ్రామాలలో శనివారం నాడు ఎంపీ ఆర్డీ ఆదేశాల మేరకు వికలాంగుల గ్రామ కమిటీలు వేయడం జరుగుతుందని జిల్లా ఉప అధ్యక్షురాలు స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో నిర్దేశించిన సమయం ప్రకారం వికలాంగుల హక్కుల గ్రామ కమిటీలు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. గాజు రెడ్డి పల్లి గ్రామంలో అధ్యక్షుడిగా కాయితి పోచయ్య ఉపాధ్యక్షులుగా కల్వకుంట్ల వెంకయ్య కార్యదర్శిగా ఉప్పల పోచయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోగా. కార్యవర్గ సభ్యులుగా మహేష్ అరవింద్ యాదగిరి యాదయ్య లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. వాడి గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులుగా రాజు ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా బీరయ్యను నియమించడం జరిగిందన్నారు కళావతి బిక్షపతి రెడ్డి ఎల్లయ్య గ్రామ కమిటీలు సభ్యులుగా నియమించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వికలాంగులకు పెన్షన్ 4000 నుండి 6000 వరకు చెల్లించాలని వికలాంగుల కోటలో ఇందిరమ్మ ఇండ్లలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించి నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# నీట్ విద్యార్థులకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు



హైదరాబాద్, జూన్ 20 (మనప్రజాప్రతినిధి): నీట్ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నిర్వహించనున్న ఈ కీలక పరీక్షను ఎలాంటి ఆందోళన, ఒత్తిడికి లోనుకాకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంత వాతావరణంలో రాయాలని విద్యార్థులకు సూచించారు. వైద్య విద్యలో ప్రవేశానికి నీట్ పరీక్ష అత్యంత కీలకమైందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ పరీక్ష కోసం విద్యార్థులు ఎంతోకాలంగా కష్టపడి సిద్ధమయ్యారని, తమ శ్రమ, పట్టుదలపై నమ్మకం ఉంచి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. కృషికి తగిన ఫలితం తప్పకుండా లభిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 208 పరీక్షా కేంద్రాల్లో దాదాపు 2.95 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు సూచించారు. ప్రశాంతమైన మనసుతో పరీక్ష రాస్తే మెరుగైన ఫలితాలు సాధించగలరని తెలిపారు. విద్యార్థులందరూ తమ లక్ష్యాలను చేరుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. భవిష్యత్తులో వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భువనేశ్వరికి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు

-భావోద్వేగ సందేశంతో అభినందనలు
-జీవితంలో వెలుగుగా అభివర్ణించిన ముఖ్యమంత్రి
-సేవా భావాన్ని కొనియాడిన చంద్రబాబు



అమరావతి, జూన్ 20 (మనప్రజాప్రతినిధి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సతీమణి నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ద్వారా ప్రత్యేక సందేశాన్ని విడుదల చేస్తూ ఆమె వ్యక్తిత్వాన్ని, సేవా భావాన్ని ప్రశంసించారు. భార్యగా, తల్లిగా, వ్యాపారవేత్తగా భువనేశ్వరి తమ కుటుంబ జీవితాల్లో వెలుగు నింపుతున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఆమె దయ, కరుణ, సానుకూల దృక్పథం అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తెలిపారు. ఇతరులను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్లే ఆమె స్వభావం ప్రశంసనీయమని అన్నారు. తాను నిర్వహించే ప్రతి బాధ్యతలో భువనేశ్వరి ప్రత్యేక ముద్ర వేస్తున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కుటుంబం, వ్యాపార రంగం, సామాజిక సేవ వంటి విభిన్న రంగాల్లో ఆమె చూపుతున్న నిబద్ధత అభినందనీయమని కొనియాడారు. భువనేశ్వరి తన జీవిత భాగస్వామిగా లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఆమె బలం, ఆప్యాయత, అంకితభావం తమ కుటుంబానికి ఎల్లప్పుడూ తోడ్పాటుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ తమ జీవితాలను మరింత ఆనందమయం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. భువనేశ్వరి సంపూర్ణ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మరింత విజయాలు సాధించి సేవా కార్యక్రమాలను విస్తరించాలని కోరుకున్నారు. ఆమె జీవితంలో ఈ సంవత్సరం మరింత ఆనందం, విజయాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సామాజిక సేవ, విద్య, ఆరోగ్య రంగాల్లో ఆమె చేస్తున్న కృషిని అభినందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు భీమాను నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం




మనప్రజాప్రతినిధి దినపత్రిక, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైతు భీమా పథకం అమలుపై కూడా ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో నలబై రెండు లక్షల మంది రైతులకు రైతు భీమా అందించగా,అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల మంది కొత్త పట్టాదారులు పెరిగారు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం భీమా లబ్ధిదారుల సంఖ్యను పెంచలేదని మండిపడ్డారు. రైతుల సంఖ్య పెరిగినప్పుడు దానికి అనుగుణంగా ప్రభుత్వం ఎల్ ఐసీకి చెల్లించే ప్రీమియం కూడా పెంచాల్సి ఉంటుంది. కానీ అలా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. తన జనగామ నియోజకవర్గంలోనే రెండు వందల ఇరవై తొమ్మిది మంది రైతులు మర ణించగా,ఇప్పటికీ డేబైఐదు రైతు భీమా క్లెయిమ్‌లు ఎల్ఐసీ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్లెయిమ్‌లు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో రైతు భీమా పథకం కింద ఎవరైనా రైతు మరణిస్తే, పది రోజుల్లోపు అంటే దశదిన కర్మలోపే ఆ కుటుంబా నికి భీమా సొమ్ము అందించి ఆదుకున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దాదాపు లక్షా ముప్పై ఐదు వేల మంది రైతు కుటుంబాలకు రైతు భీమా కింద ఎలాంటి దరఖాస్తులు అవసరం లేకుండానే,నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో పది రోజుల్లోనే డబ్బులు జమ చేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వా నిదేనని గుర్తు చేశారు. ఉన్న రైతు భీమా పథకానికే ప్రీమియం సక్రమంగా చెల్లించే సామర్థ్యం ఈ ప్రభుత్వానికి లేదా అని పల్లా రాజేశ్వర్ రెడ్డి,నిలదీశారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, రైతు భీమా క్లెయిమ్‌లను కూడా తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు

